www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Hyderabad, Karimnagar, Circulated to : Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 131 | ఆదివారం | 26 ఏప్రిల్, 2026

# అంతరిక్షంలో హైదరాబాద్ కీర్తి

## శ్రీహరికోటకు 'విక్రమ్-1' పయనం



జెండా ఊపి సాగనంపిన సీఎం రేవంత్ రెడ్డి

**దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్**

**శంషాబాద్ స్కైరూట్ సంస్థలో సందడి**

**త్వరలోనే నింగిలోకి 'విక్రమ్'**

అది శంషాబాద్‌లోని ఒక రహస్య ప్రయోగశాల.. అక్కడ నెలకొన్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఒక భారీ వాహనం కదిలింది. చూడటానికి సాదాసీదాగా కనిపిస్తున్నా, దాని గర్భంలో కొన్ని వందల కిలోల బరువును అంతరిక్షంలోకి మోసుకెళ్లే అద్భుత శక్తి దాగి ఉంది. భారతదేశపు అంతరిక్ష చరిత్రలో ఒక ప్రైవేట్ సంస్థ సాగించబోతున్న అతిపెద్ద సాహసానికి ఆ వాహనమే నాంది. అదే హైదరాబాద్ గడ్డపై ప్రాణం పోసుకున్న 'విక్రమ్-1'. నిన్నటి వరకు ప్రయోగశాలకే పరిమితమైన ఈ రాకెట్, ఇప్పుడు అనంత విశ్వంలోకి దూసుకెళ్లేందుకు తన మొదటి అడుగు వేసింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపి సాగనంపడంతో, ఈ రాకెట్ తన లక్ష్యస్థానమైన శ్రీహరికోట వైపు ప్రయాణాన్ని ప్రారంభించింది.

## అజారుద్దీన్, కోదండ రామ్‌కు ఊరట

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్ 2




## తెలంగాణ రాజకీయాల్లో

# కొత్త శకం

## 'తెలంగాణ రాష్ట్ర సేన'ను ప్రకటించిన కవిత

**పార్టీ పేరు, జెండా, ఎజెండా వెల్లడి**

**మూడు ప్రధాన పార్టీలే లక్ష్యంగా విమర్శలు**

**సామాజిక తెలంగాణే ధ్యేయం**

**ప్రజల కోసం 'టీఆర్ఎస్' పునరాగమనం**

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయ యవనికపై శనివారం ఒక కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నూతన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిస్తూ 'తెలంగాణ రాష్ట్ర సేన' పార్టీని ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె పార్టీ పేరు, జెండా, ఎజెండాను వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు (బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ) ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. సభను ఉద్దేశించి కవిత ప్రసంగిస్తూ.. తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడిన వారంతా నేడు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం,

మిగతా 3 లో



## సీఎం అవుతా..

గన్‌పార్క్ వద్ద అమరవీరులకు కవిత నివాళి

కొత్త విప్లవానికి నాంది అన్న టీఆర్ఎస్ అధినేత్రి

**రాష్ట్రంలో 'కర్కోటకుడి' పాలన**

ముఖ్యమంత్రి రేవంత్‌పై నిప్పులు! 3





బంజారాహిల్స్‌లోని నివాసంలో పూజలు చేసిన అనంతరం భర్త అనిల్‌తో కలిసి అత్తామామలు దేవనపల్లి రాంకిషన్ రావు, నవలత ఆశీర్వాదం తీసుకున్న కవిత.







# నేటి నుంచే 'డిజిటల్' జనగణన

మీ వివరాలు మీరే నమోదు చేసుకోవచ్చు!

మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం

వెబ్ పోర్టల్‌ను ప్రకటించిన భారతీ హోళికెరి

తెలంగాణలో తొలిసారి కులగణన

ఇంటింటికీ రానున్న ఎన్యుమరేటర్లు 2

# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

## ఇంకా అజ్ఞాతంలోనే గణపతి తదితరులు

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి 2




## ఆర్టీసీ బలోపేతమే లక్ష్యం



2

సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించగలిగాం

ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం



# నన్ను వివాదంలోకి లాగడం సరికాదు

మాజీ ఆర్మీ చీఫ్ నరవణె

'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' వివాదంపై స్పందన

అది ముగిసిన అధ్యాయమని వెల్లడి 4


భారత సైన్యానికి నాయకత్వం వహించిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె, తన అముద్రిత ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై నెలకొన్న రాజకీయ వివాదంపై అసహనం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

పలు రాష్ట్రాలకు 'వడగాల్పుల' హెచ్చరిక

ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర ప్రభావం

రాత్రిపూట వీస్తున్న వేడి గాలులు 4






## హర్మూజ్‌లో అమెరికా సైనిక ఆంక్షలు

అణ్వాయుధ కార్యక్రమాలు వీడే వరకు సైనిక ఒత్తిడి తప్పదు

.. వివరాలు 4లో

ప్రజానావ
హైదరాబాద్ | ఆదివారం 26 ఏప్రిల్ 2026



# అజారుద్దీన్, కోదండ రామ్‌కు ఊరట

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

**ప్రజానావ, హైదరాబాద్:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# సీఎంతో పోలీస్ అధికారుల భేటీ



**ప్రజానావ, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.


# మెట్రో చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణారావు




**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ.15 వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును బోర్డు చైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు. అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, ÷నాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. షేర్ అలాట్‌మెంట్‌కు కూడా ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

### టీటీడీ మాజీ మెంబర్ శివకుమార్‌కు నోటీసులు



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో సాక్ష్యాధారాల సేకరణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా మరో కీలక వ్యక్తికి నోటీసులు జారీ చేసింది. యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ మాజీ సభ్యులైన కె. శివకుమార్ ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ విచారణను ఎదుర్కోనున్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక సమాచారం సేకరించేందుకు శివకుమార్‌కు అధికారులు నోటీసులు పంపారు. మే 28వ తేదీన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ విచారణ జరగనుందని సిట్ అధికారులు తెలిపారు. కేసీఆర్ హయాంలో రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ కాగా, తాజాగా సాక్షుల విచారణలో భాగంగా శివకుమార్‌ను పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్యాపింగ్ బాధితుల్లో శివకుమార్ పేరు ఉందా? లేదా? దీనికి సంబంధించిన ఇతర వివరాలు ఏమైనా ఆయనకు తెలుసా? అనే కోణంలో అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వేదికగా చేసుకుని జరుగుతున్న ఈ విచారణ, ఈ కేసును మరింత సమగ్ర సమాచారాన్ని ఛేదించే దిశగా ఈ విచారణ సాగనున్నట్లు తెలుస్తోంది. మే 28వ తేదీన శివకుమార్ ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో ఎవరి పాత్రను బయటపెడుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# అంతరిక్షంలో హైదరాబాద్ కీర్తి

### శ్రీహరికోటకు 'విక్రమ్-1' పయనం
### జెండా ఊపి సాగనంపిన సీఎం రేవంత్ రెడ్డి
### దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్
### శంషాబాద్ స్కైరూట్ సంస్థలో సందడి
### త్వరలోనే నింగిలోకి 'విక్రమ్'



**ప్రజానావ, హైదరాబాద్:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికైంది. నగరానికి చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' రూపొందించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్–1' తన అంతిమ ప్రయాణాన్ని ప్రారంభించింది. శనివారం శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ మ్యాక్స్–క్యూ క్యాంపస్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ రాకెట్‌ను జెండా ఊపి శ్రీహరికోటకు పంపారు. ప్రీ–ఫ్లైట్ పరీక్షలన్నింటినీ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రాకెట్, తదుపరి ప్రయోగం కోసం నెల్లూరు జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ూనూా=)కు చేరుకోనుంది.

### స్వదేశీ పరిజ్ఞానం.. అద్భుత సాంకేతికత

భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ స్మృత్యర్థం 'విక్రమ్–1'గా నామకరణం చేసిన ఈ రాకెట్, పూర్తి స్వదేశీ సాంకేతికతతో 100 శాతం భారతదేశంలోనే తయారైంది. స్కైరూట్ సంస్థను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాకెట్ తయారీలో వాడిన అత్యాధునిక టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాకెట్ తయారీలో కీలక పాత్ర పోషించిన యువ శాస్త్రవేత్తలు, సంస్థ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ ఒక ఐటీ కేంద్రంగానే కాకుండా, ఇప్పుడు స్పేస్ టెక్నాలజీలోనూ ప్రపంచ స్థాయికి ఎదగడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు.

### తేలికగా.. బలంగా.. 3డీ ప్రింటెడ్ ఇంజన్లతో..

విక్రమ్–1 రాకెట్ అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం వల్ల ఇది చాలా తేలికగా ఉండటమే కాకుండా అత్యంత పటిష్టంగా ఉంటుంది. అంతేకాకుండా, ఇందులో అత్యాధునిక 3డీ ప్రింటెడ్ ఇంజన్లను వినియోగించారు. సుమారు 300 నుండి 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో–ఎర్త్ ఆర్బిట్ (ూజుూ)లోకి ప్రవేశపెట్టగల సామర్థ్యం ఈ రాకెట్‌కు ఉంది. 2025 నవంబర్‌లో ఆవిష్కరించబడిన ఈ రాకెట్, 2026 ప్రథమార్ధంలోనే నింగిలోకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది.

### ప్రైవేట్ రంగంలో మైలురాయి

భారతదేశంలో అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యానికి తెరిచిన తర్వాత, ఒక ప్రైవేట్ సంస్థ పూర్తిస్థాయి కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగానికి పంపడం ఇదే మొదటిసారి. శ్రీహరికోట చేరుకోనున్న విక్రమ్–1, అక్కడ తుది దశ పరీక్షల అనంతరం నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే అంతర్జాతీయ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగాల మార్కెట్లో హైదరాబాద్ సంస్థలకు సరికొత్త అవకాశాలు లభిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, స్కైరూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'డిజిటల్' జనగణన

### మీ వివరాలు మీరే నమోదు చేసుకోవచ్చు!
### మే 10 వరకు సెల్ఫ్-ఎన్యుమరేషన్‌కు అవకాశం..
### వెబ్ పోర్టల్‌ను ప్రకటించిన భారతీ హొళికెరి
### తెలంగాణలో తొలిసారి కులగణన..
### ఇంటింటికీ రానున్న ఎన్యుమరేటర్లు




**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనగణన (జనగణన–2027) ప్రక్రియకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సెల్ఫ్–ఎన్యుమరేషన్' (స్వయం నమోదు) కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హొళికెరి వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఈ వివరాలను వెల్లడించారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కులగణనను కూడా ఈ ప్రక్రియలో భాగంగా చేపట్టడం విశేషమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఈసారి సెల్ఫ్–ఎన్యుమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా https://se.census.gov.in వెబ్ పోర్టల్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని, అయితే ఇది కేవలం ప్రజల సౌలభ్యం కోసం కల్పించిన సౌకర్యం మాత్రమేనని, తప్పనిసరి కాదని ఆమె స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయనున్నట్లు భారతీ హొళికెరి వివరించారు. మొదటి దశలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటినీ సందర్శించి భవనాలను గుర్తిస్తారని చెప్పారు. ఆస్పత్రులు, బడులు, గుడిసెలు, అద్దె భవనాలు ఇలా భౌగోళికంగా ఉన్న ప్రతి కట్టడాన్ని లెక్కిస్తామని, ఒక భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇళ్ల గణన కోసం ప్రత్యేకంగా బ్లాకులను విభజించి ఎన్యుమరేటర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి రెండో దశ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఆ సమయంలో ఎన్యుమరేటర్లు ప్రతి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారని డైరెక్టర్ తెలిపారు. 2027 ఫిబ్రవరి నాటికి అంతా సిద్ధం చేస్తామని, తెలంగాణ భౌగోళిక పరిధిలోని ప్రతి ఇంటినీ లెక్కిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఎన్యుమరేటర్లకు సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీని బలోపేతం చేయడమే లక్ష్యం: పొన్నం

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- ఇంకా అజ్ఞాతంలోనే గణపతి తదితరులు
- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి




**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె–47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐఃూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం

మొదటి పేజీ తరువాయి

బీజేపీ చేతగానితనం వల్ల తెలంగాణ సమాజం ఇబ్బందుల్లో ఉంది. సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు. అప్పట్లో పాలిస్తున్న కుటుంబంలో నేను కూడా భాగమే.. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నాను, తెలంగాణ ప్రజలను క్షమించమని కోరుతున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు.

### మారిన కేసీఆర్.. ఆగని ప్రాజెక్టులు

గతంలో ఉద్యమం చేసిన కేసీఆర్ వేరని, ఇప్పటి కేసీఆర్ మారిపోయారని కవిత విమర్శించారు. "నాడు చేనేత కార్మికుల కోసం భిక్షాటన చేసిన కేసీఆర్, నేడు మారుమూల ప్రాంతాల్లో కష్టం వచ్చినా రాని మనిషిగా మారిపోయారు. కేసీఆర్ ఇప్పుడు మన కేసీఆర్ కాదని, ఆయన ఒక 'మరబొమ్మ' అయ్యారని వ్యాఖ్యానించారు. గుంటనక్కలు, తోడేళ్ల చేతుల్లో ఆయన ఖైదీ అయ్యారు. కేంద్రంతో గొడవ పెట్టుకోవడం వల్లే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాలేదు" అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తన సాంకేతికతను కాపాడుకున్నా, 'ఆత్మ'ను కోల్పోయిందని ఎద్దేవా చేశారు.

### సామాజిక న్యాయమే ఎజెండా

తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ ఇంకా కొనసాగుతోందని, దానిని అంతం చేసి సామాజిక న్యాయం సాధించడమే తమ పార్టీ లక్ష్యమని కవిత ప్రకటించారు. బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ.. ఆ పార్టీకి తెలంగాణ ఏర్పడటమే ఇష్టం లేదని, ఏపీలో కలిసిన ఐదు గ్రామాలను తిరిగి తెచ్చే దమ్ము బీజేపీ ఎంపీలకు ఉందా అని సవాల్ విసిరారు. ఆ గ్రామాలు రాకపోతే భద్రాచలం రాముడి గుడి మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



### అమ్మలాంటి పాలన

రాష్ట్రంలోని 3.5 కోట్ల మంది ప్రజలకు అమ్మగా మారి, అమ్మతనంతో కూడిన పాలన అందించాలని తాను ఆశిస్తున్నట్లు కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఉద్యమ సమయంలో ఎలాగైతే కాగడా పట్టి వెలుగునిచ్చారో, ఇప్పుడు కూడా ఈ కొత్త పార్టీ కోసం అదే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాధికారంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, అందుకే 'తెలంగాణ రాష్ట్ర సేన' ప్రజల పక్షాన పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో 'కర్కోటకుడి' పాలన

రాష్ట్రంలో ప్రస్తుతం ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని, సామాన్య ప్రజల కష్టాలు పట్టని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తామే ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతామని కవిత ప్రకటించారు. ఇది ప్రారంభం మాత్రమేనని, 'ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్' అంటూ కాంగ్రెస్ సర్కార్‌కు హెచ్చరికలు జారీ చేశారు. గురుకుల పాఠశాలల్లో వరుసగా విద్యార్థులు మరణిస్తున్నా సీఎం స్పందించకపోవడం దారుణమని, అందుకే ఆయనను కర్కోటకుడు అనాల్సి వస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం తమ పార్టీయే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమని, కేవలం రెండేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది మనమేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

### ఐదు హామీలతో పాంచజన్యం

ఈ సభ వేదికగా కవిత 'పాంచజన్యం' పేరుతో ఐదు కీలక హామీలను ప్రజల ముందుకు తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఆస్పత్రిలోనైనా ఏ రోగానికైనా ఉచిత వైద్యం అందిస్తామని, 'రైతే రాజు' నినాదాన్ని నిజం చేసేలా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. యువతకు ఉపాధి కోసం ప్రభుత్వం ద్వారానే రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు రుణాలు అందజేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌తో 4 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యమకారుల కోసం లక్ష 'సూపర్ న్యూమరీ' ఉద్యోగాలను కేటాయిస్తామని వెల్లడిస్తూ సామాజిక న్యాయమే తమ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

## కచ్చితంగా సీఎంని అవుతా



తెలంగాణలో కొత్త రాజకీయ విప్లవం మొదలైందని, తాను కచ్చితంగా సీఎం అయ్యి తీరుతానని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన నూతన పార్టీ ఆవిర్భావం సందర్భంగా మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఆమె భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్ర భవిష్యత్తు కోసం తాను సాగిస్తున్న ఈ పోరాటాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. తన లక్ష్యం స్పష్టమని, రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో అత్యున్నత పీఠాన్ని అధిరోహిస్తానని ఆమె స్పష్టం చేశారు. మునీరాబాద్ సభకు వెళ్లేముందు కవిత తన నివాసంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. సర్వమత ప్రార్థనల అనంతరం తన భర్త, ఇతర కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత నేరుగా అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌కు చేరుకున్న కవిత, అక్కడ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాల సాధన కోసమే కొత్త పార్టీని స్థాపిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా ప్రకటించారు.

### మునీరాబాద్‌కు జన ప్రభంజనం

గన్‌పార్క్ వద్ద నివాళులర్పించిన అనంతరం వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆమె మునీరాబాద్‌కు ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీ పొడవునా కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా తనకున్న బలమైన కేడర్ అంతా ఈ ర్యాలీలో పాల్గొని సందడి చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ పరిణామం కొత్త చర్చకు దారితీస్తుందని, ప్రజల పక్షాన నిలబడే ఏకైక శక్తిగా తమ పార్టీ ఎదగబోతోందని కవిత ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

### ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

### 27 న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు



**ప్రజానావ, హైదరాబాద్:** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తిచేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్దమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

# మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

### లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి

### టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్

### మంత్రి సీతక్క వెల్లడి



**ప్రజానావ, హైదరాబాద్:** మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ఫ్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.




# ఎంతయినా ఒరిజినల్ ఒరిజినలే

### కవిత పార్టీపై బీఆర్ఎస్ సెటైర్లు

### అసలు ఒరిజినలే లేదుగా అంటూ టీఆర్ఎస్ ప్రతిదాడి

**ప్రజానావ, హైదరాబాద్:** కవిత పార్టీపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన బీఆర్ఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లెరీ ఫొటోలు షేర్ చేసింది బీఆర్ఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆర్ఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆర్ఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆర్ఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.

# తెలంగాణలో వచ్చేది బీజేపీయే

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**ప్రజానావ, హైదరాబాద్:** కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బీజేపీ ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

# ప్రత్యేక తెలంగాణ బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా: ఎంపీ అర్వింద్



**ప్రజానావ, హైదరాబాద్:** సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కాదని బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా-పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండంటూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమ్మెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. పిట్టల దొర క్యారెక్టర్ కేసీఆర్ అయితే.. పిట్టల దొరసాని క్యారెక్టర్ కవితది అన్నారు. సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే ప్రజలు వాళ్లను ఓడించి బీజేపీని గెలిపించారన్నారు. ఆమెకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీ అని చెప్పారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

హైదరాబాద్ | ఆదివారం 26 ఏప్రిల్ 2026




సంపాదకీయం


# పాంచజన్యం పూరించిన కవిత!

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉ ందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉ ద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్దత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# నన్ను వివాదంలోకి లాగడం సరికాదు

- మాజీ ఆర్మీ చీఫ్ నరవణె
- 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' వివాదంపై తొలిసారి స్పందన..
- అది ముగిసిన అధ్యాయమని వెల్లడి
- ప్రచురితం కాని పుస్తకాన్ని కోట్ చేయడంపై ఆవేదన

**న్యూఢిల్లీ:** భారత సైన్యానికి నాయకత్వం వహించిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె, తన అముద్రిత ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై నెలకొన్న రాజకీయ వివాదంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రచురణకు నోచుకోని పుస్తకంలోని అంశాలను వెలుగులోకి తెచ్చి, తనను అనవసరంగా వివాదాల్లోకి లాగారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఆయన రాసిన మరో పుస్తకం 'ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్: అన్ ఎర్తింగ్ మిలిటరీ మిత్స్ అండ్ మిస్టరీస్' విడుదలైన సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ



అంశాలపై స్పందించారు. చైనా సరిహద్దుల్లో జరిగిన ఘర్షణలు, అగ్నిపథ్ పథకం వంటి కీలక అంశాలపై నరవణె తన ఆత్మకథలో రాశారని ప్రచారం జరిగింది. అయితే, రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఈ పుస్తక ప్రచురణకు ఇంకా అనుమతి లభించలేదు. ఈ క్రమంలో, ప్రచురితం కాని పుస్తకంలోని కొన్ని భాగాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రస్తావించడం రాజకీయ దుమారానికి దారితీసింది. దీనిపై నరవణె స్పందిస్తూ.. "అసలు బయటకే రాని పుస్తకాన్ని కోట్ చేసి చర్చలు జరపడం ఏమాత్రం సమంజసం కాదు. నన్ను ఈ వివాదంలోకి లాగడం సరైన పద్ధతి కాదు" అని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

### అది ముగిసిన అధ్యాయం

గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ వివాదం ఇప్పుడు ముగిసిందని నరవణె స్పష్టం చేశారు. దీనిపై మరింత చర్చ అవసరం లేదని, ప్రస్తుతం తాను కొత్త పుస్తకాలపై దృష్టి సారించానని తెలిపారు. రక్షణ శాఖ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పాఠకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. రాజకీయాలకు అతీతంగా దేశ రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన మాజీ ఆర్మీ చీఫ్, తన పుస్తకం చుట్టూ జరుగుతున్న రాజకీయ విమర్శలను తోసిపుచ్చడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# హర్మూజ్‌లో అమెరికా సైనిక ఆంక్షలు..

- అణ్వాయుధ కార్యక్రమాలు వీడే వరకు సైనిక ఒత్తిడి తప్పదు
- రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్
- ప్రపంచ చమురు రవాణాపై అగ్రరాజ్యం పట్టు.. మిగిలిన దేశాల్లో కలవరం

**వాషింగ్టన్:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు యుద్ధ మేఘాలను మరింత దట్టం చేస్తున్నాయి. ప్రపంచ చమురు వాణిజ్యానికి వెన్నెముక వంటి హర్మూజ్ జలసంధిపై అమెరికా తన పట్టును మరింత బిగించింది. ఇరాన్ నౌకల రాకపోకలను అడ్డుకుంటూ అగ్రరాజ్యం విధిస్తున్న ఈ దిగ్బంధనాన్ని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఒక 'ఉక్కు కవచం'తో పోల్చారు. ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా పట్టు మరికొంత కాలం కొనసాగుతుందని ఆయన అధికారికంగా ప్రకటించారు.



ఇరాన్ తన అణ్వాయుధ తయారీ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేసే వరకు ఈ ఆర్థిక మరియు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని హెగ్సెత్ హెచ్చరించారు. "ఇది కేవలం తాత్కాలిక చర్య కాదు, అవసరమైతే శాశ్వత దిగ్బంధనంగా మారవచ్చు. అంతర్జాతీయ స్థిరత్వానికి మరియు ప్రపంచ శాంతికి ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును తొలగించడమే మా ప్రథమ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ మిషన్ ప్రమాదకరమైనదైనప్పటికీ, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా తాము ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడిచమురులో ఐదింట ఒక వంతు హర్మూజ్ జలసంధి గుండానే వెళుతుంది. ఇప్పుడు అమెరికా దీనిని తన నియంత్రణలోకి తీసుకోవడంతో అంతర్జాతీయ ఇంధన ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అమెరికా వైఖరిని కొన్ని దేశాలు తప్పుబడుతున్నప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం మాత్రం తన 'ఉక్కు కవచం' వ్యూహంతో ముందుకు వెళుతోంది. ఈ దిగ్బంధనం ఇరాన్‌ను లొంగదీసుకుంటుందా లేక మరో భారీ యుద్ధానికి దారితీస్తుందా అన్నది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉ త్కంఠ రేపుతోంది.

# మే 5 నుంచి బెంగాల్‌లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తర్వాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**కోల్‌కతా:** ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్వ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి



మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.


# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

- పలు రాష్ట్రాలకు 'వడగాల్పుల' హెచ్చరిక
- రాజస్థాన్‌లో 44.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత
- ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర ప్రభావం
- మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని ఐఎండీ సూచన
- రాత్రిపూట వీస్తున్న వేడి గాలులు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఉత్తర, దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతుండటంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హీట్‌వేవ్ హెచ్చరికలు జారీ చేసింది. రాజస్థాన్‌లోని








శ్రీగంగానగర్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో వేడితో పాటు తేమ శాతం పెరగడంతో ఉక్కపోత తీవ్రంగా ఉంది. ఉత్తర భారతంలో పగటిపూటే కాకుండా రాత్రి వేళల్లో కూడా వేడి గాలులు వీస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు తూర్పు, మధ్య మరియు వాయువ్య భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం వాయువ్య, మధ్య భారతంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీల మధ్య రికార్డవుతున్నాయి. అనేక చోట్ల సాధారణం కంటే 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగడం పట్ల నిపుణులు అప్రమత్తం చేస్తున్నారు. జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. తీవ్రమవుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని వాతావరణ శాఖ సూచించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. సరిపడా నీళ్లు తాగాలని, తేలికపాటి నూలు వస్త్రాలు ధరించాలని, శ్రమతో కూడిన పనులను ఎండలో చేయవద్దని సూచించింది. ఐఎండీ అంచనాల ప్రకారం, వాయువ్య భారతదేశంలో ఏప్రిల్ 27 వరకు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదు. ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం మొదట ఉ ష్ణోగ్రతలు పెరిగి, ఆపై స్వల్పంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. తీర ప్రాంత రాష్ట్రాల్లో ఉక్కపోత కారణంగా ప్రజలు మరింత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు.

# వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటం సాగిస్తాం
- బద్దనపల్లి కొనుగోలు కేంద్రం పరిశీలనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక
- అన్ని కొనుగోలు కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలిచి, వడ్లు కొనుగోలు చేయిస్తాం



**ప్రజానావ, సిరిసిల్ల**: వడ్ల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కె రామారావు ఆరోపించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నెల రోజులుగా రైతులు వడ్లు కేంద్రాలకు తీసుకువస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క గింజ కూడా కొనలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు కొంటే మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కొనుగోళ్లు చేయడం లేదని ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు 1000 టన్నుల వడ్లు కూడా కొనలేదని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రైతు బంధు లేదు, సరిపడా విద్యుత్ సరఫరా లేదు, సమయానికి వడ్లు కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల పరిస్థితి దారుణంగా మారిందని అన్నారు. భూ యజమానులకు ఇచ్చినట్లే కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ అమలు కాలేదని, రైతు కూలీలకు 1000 రూపాయలు ఇస్తామని చెప్పిన వాగ్దానం కూడా నెరవేర్చలేదని తెలిపారు. వడ్ల కొనుగోళ్ల కోసం వెంటనే కాంటాలను ఏర్పాటు చేసి, రైస్ మిల్లులను కేటాయించాలని, 500 రూపాయల బోనస్‌తో కలిపి కనీస మద్దతు ధరను 2,350 రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలిచి, వడ్లు కొనుగోలు అయ్యే వరకు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావంతో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని, వెంటనే ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకపోతే రైతుల ధాన్యం తడిసిపోతుందని తెలిపారు. ఇప్పటికే రైతులు తమ ఖర్చుతో టార్పాలిన్ కవర్లు కొనుగోలు చేసి ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి నెలకొందన్నారు.

## రైసు మిల్లులే కేటాయించకుంటే..

రైస్ మిల్లులు కేటాయించకపోతే ఎవరు కొనుగోలు చేస్తారు? ఎలా తూకం వేస్తారు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం దళారులకు లాభం చేకూర్చేందుకు రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అధికారులను అడిగితే సిరిసిల్లలో 1000 క్వింటాళ్ల వడ్లు కూడా కొనలేదని చెప్పారని తెలిపారు. “మాది రైతు ప్రభుత్వం” అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇంత దారుణమైన పాలన ఎప్పుడూ చూడలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ రోడ్డెక్కి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని రైతులను కలిసి వారి సమస్యలపై ఉద్యమం చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం అష్ట కష్టాలు పడుతున్నదని కేటీఆర్ ఉన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్నదన్నారు “ఇంకా రెండు సంవత్సరాలు ఆగండి.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం” అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

- సన్నరకాలు సాగు చేయాలి, ప్యాడీ క్లీనర్లు వినియోగించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ మెప్మా కొనుగోలు కేంద్రంలో పరిశీలన



**ప్రజానావ, సిరిసిల్ల :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. టార్పాలిన్లు, గన్ని సంచులు, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపు.. ఆన్లైన్లో వివరాల నమోదు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోశాలకు వరిగడ్డి వితరణ

**ప్రజానావ, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు వరిగడ్డి వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గూడ దేవేందర్ రెడ్డి శనివారం మూగజీవాలపై తన మమకారాన్ని చాటుతూ మొత్తం 342 వరిగడ్డి కట్టలను గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, “మూగజీవాల సంరక్షణ మన అందరి బాధ్యత. ముఖ్యంగా ఈ ఎండాకాలంలో గోశాలల్లో ఉన్న పశువులకు తగిన ఆహారం అందించడం చాలా అవసరం. చిన్న సహాయం చేసినా పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం చేయాలి” అని విజ్ఞప్తి చేశారు. అలాగే, గతంలో కూడా తాను పలుమార్లు గోశాలకు వరిగడ్డి వితరణ చేసినట్లు తెలిపారు.





# రాజన్న ఆలయ అభివృద్ధికి విరాళం

**ప్రజానావ, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాల కోసం భక్తుడు విరాళం అందజేశారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడకు చెందిన దండి శ్రీనివాసరావు పూజిత దంపతులు రూ. 1,00,116/- ను ఆలయ అభివృద్ధి నిధికి విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని దేవస్థానం ఏఈఓ జి. అశోక్ కుమార్ అందజేశారు.

# కూతురిపై తల్లిదండ్రుల అఘాయిత్యం

**ప్రజానావ, ముంబై:** అమరావతి జిల్లా వరూడ్‌లో ఓ సంఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో 16 ఏళ్ల బాలికను ఇంట్లో బంధించి, ఆమె జుట్టు మొత్తం కత్తిరించిన తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక యువకుడు వెంటపడుతున్నాడనే అనుమానంతో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు సమాచారం. బాధిత బాలిక స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం బాలికను ప్రభుత్వ బాలల గృహానికి తరలించగా, యువకుడి విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# అంబేద్కర్ నమ్మింది.. కేసీఆర్ ఆచరించింది ఒక్కటే

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్

## రామన్న పల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**ప్రజానావ, సిరిసిల్ల :** మహిళలకు ఓటు హక్కు కల్పించింది మహా నాయకుడు అంబేద్కర్, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని కేటీఆర్ అన్నారు. శనివారం రామన్న పల్లెలో గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి కేటీఆర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటుకు రాకుండా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వలేదన్నారు. ఆయన ఆశయాలకు న్యాయం జరగాలంటే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో దళితులకు మూడెకరాల భూమి బీసీలకు వివిధ పథకాలు అందివ్వడంతో పాటు 1000 గురుకుల స్కూళ్లను ఏర్పాటు చేశామని కేటీఆర్ అన్నారు.

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు



**ప్రజానావ, సిరిసిల్ల :** ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శనివారం అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత, ఐసిడీఎస్ సిరిసిల్ల సీడీపీఓ ఉమారాణి, సూపర్ వైజర్ వనిత, డీసిపీఓ కవిత, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ స్రవంతి , పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. బాలిక తల్లిదండ్రులను వివరాలు అడిగినా, వారు సహకరించకపోగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారు. దీనితో అధికారులు బాలిక చదివిన పాఠశాల నుంచి రికార్డులు సేకరించగా, 24-08-2009న జన్మించినట్లు ధృవీకరించారు. బాలిక వయస్సు చట్టపరంగా వివాహానికి తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. ఈ సమయంలో బాలిక బంధువులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్వాడి టీచర్ సమాచారం ఇచ్చిందని ఆరోపిస్తూ ఆమెపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించిన ఘటన కూడా జరిగింది. అనంతరం బాలికను బాలల సంరక్షణ కమిటీ ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అలాంటి వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# కవిత సభకు తరలిన కార్యకర్తలు




**ప్రజానావ, జమ్మికుంట :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు హైదరాబాద్ మేడ్చల్‌లో జరుగనున్న పార్టీ ఆవిర్భావ సభకు జమ్మికుంట పట్టణం నుంచి అంబాల హరీష్ ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, పట్టణం నుంచి అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సురేష్, ఎర్ర వెంకటేష్, అంబాల సుదర్శన్, కిరణ్, శివ రాజు, మమత, సునీత పాల్గొన్నారు.

# బాలిక ప్రాణం తీసిన రీల్స్ పిచ్చి

**ప్రజానావ, ముంబై :** థానేలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మొబైల్‌లో రీల్ చూసిన ఒక మైనర్ బాలుడు, అందులో కనిపించిన కత్తి యుద్ధాన్ని అనుకరించే ప్రయత్నంలో తన చిన్న చెల్లెలి మెడలో కత్తితో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఘటనపై ముంబ్రా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు గత రెండేళ్లుగా స్కిజోఫ్రీనియా వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా అక్రిడేషన్ కమిటీ నియామకం

**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ శనివారం నియామకం అయ్యింది. ఛైర్మన్ గా జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్, కన్వీనర్ గా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఏడుకొండలు, కమిటీ సభ్యులుగా దండి సంతోష్ కుమార్, టివి నారాయణ, ఏదుల తిరుపతి, కాంబోజు ముత్యం, మ్యాన శ్రీనివాస్, లాయక్ పాషా, దాసరి దేవేందర్, హింగే శ్రీనివాస్, సయ్యద్ ఆసిఫ్ ఆలీ సదత్, మాజిద్ హుస్సేన్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధిలు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ రెండేళ్ల కాలపరిమితితో కొనసాగనుంది. అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా ఈ కమిటీ పనిచేయనుంది.



## మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌కు జాతర ఆహ్వానం

**ప్రజానావ, నారాయణపేట:** నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో నిర్వహించబోయే హిందూ సమ్మేళనం మరియు ఈశ్వరాంజనేయ స్వామి జాతర మహోత్సవానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌కు ఆహ్వానం అందజేశారు. శనివారం పెద్ద చింతకుంట గ్రామస్తులు, హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు ఆయనను స్వయంగా కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జాతర విశేషాలను, నిర్వహించబోయే కార్యక్రమాలను ఆయనకు వివరించారు. కార్యక్రమంలో సూర్యమోహన్, గ్రామ హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుండు రాజు

**ప్రజానావ, మంచిర్యాల:** ఆర్ కృష్ణయ్య బీసీ దళపతి మాజీ రాజ్యసభ సభ్యుడు జాతీయ కార్యదర్శి పగడాల సుధాకర్ కన్వీనర్ ఉజ్జ కృష్ణ జనార్ధన్ పలువురి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఉపాధ్యక్షులు వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ పలువురు ప్రశంసించారు మునుముందు రాబోయే రోజుల్లో బహుజన బీసీ వాదుల్లో బీసీల ఐక్యతతో పాటు తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం రాబోతుంది అన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు




### ఎస్పీ డాక్టర్ వినీత్

**ప్రజానావ, నారాయణపేట:** విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. నర్వ మండలానికి చెందిన ఎస్బీ కానిస్టేబుల్ మురళీకృష్ణ కుమారులు విద్యా, క్రీడా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కానిస్టేబుల్ పెద్ద కుమారుడు జి. గౌతమ్ ఇంటర్ ఎంపీసీలో 1000కి 983 మార్కులు సాధించడంతో పాటు, జేఈఈ మెయిన్స్‌లో 96.71 పర్సంటైల్ సాధించి సత్తా చాటాడు. చిన్న కుమారుడు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 428 మార్కులు సాధించడమే కాకుండా, ఫుట్‌బాల్‌లో జాతీయ స్థాయి పోటీలకు (అండర్-14, 17) ఎంపికై రాణించాడు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను శాలువాతో సన్మానించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేసిన కానిస్టేబుల్ మురళీకృష్ణను అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలే విజయానికి మూలస్తంభాలని, సాధారణ కుటుంబం నుండి వచ్చిన విద్యార్థులు దేశ స్థాయిలో గుర్తింపు పొందడం జిల్లాకు గర్వకారణమని ఎస్పీ పేర్కొన్నారు.

## రావణ వాహనంపై శివపార్వతులు

**ప్రజానావ, చౌడేపల్లి:** పట్టణంలోని అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శివపార్వతులు రావణుడు పై ఊరేగారు ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు శివకుమార్ స్వామి మహేష్ల ఆధ్వర్యంలో స్వామివారికి విషెస్ అభిషేకం అలంకరణ గమనించారు రాత్రి వినాయక స్వామి సమేత శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను రావన వాహనంపై ఉంచి భక్తులకు దర్శనం ఇప్పించారు .వాహన సేవకు సజ్జన కులస్తులు ఉభయ దారులుగా వ్యవహరించారు .బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయము వాహనాలను వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు

# బాధ్యతల మార్పిడి.. ఆత్మీయ స్వాగతం






- కోరుట్లకు కొత్త సి.ఐ లక్ష్మీనారాయణ
- మెట్‌పల్లికి సురేష్‌బాబు బదిలీ

**సురేష్‌బాబు కృతజ్ఞతలు.. భావోద్వేగ వీడ్కోలు**

**ప్రజానావ, కోరుట్ల:** కోరుట్ల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా లక్ష్మీనారాయణ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి సర్కిల్‌కు బదిలీపై వెళ్తున్న సి.ఐ బి.సురేష్‌బాబు ఆయనకు పూలమొక్క అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని కొత్త సి.ఐకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కోరుట్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని.. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ అందిస్తానని హామీ ఇచ్చారు. గత రెండేళ్లుగా కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా తన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసుకుని మెట్‌పల్లి సి.ఐగా వెళ్తున్న సందర్భంగా సురేష్‌బాబు భావోద్వేగంగా స్పందించారు. ఈ రెండేళ్ల కాలంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన ఉన్నతాధికారులకు.. సహకరించిన ఎస్.ఐలు, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ పోలీస్ స్టేషన్ల సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మూడు మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, మీడియా మిత్రులు అందించిన సహకారాన్ని మరువలేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉంది





- అంబారిపేటలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజానావ, కథలాపూర్:** గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా అంబారిపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగానే అంబారిపేటలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంబారిపేటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు. ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు, ప్రసూతి సేవలు, టీకా కార్యక్రమాలు, ప్రాథమిక చికిత్సలు అందించబడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత, పోషకాహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందేలా చూడాలని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబారిపేట గ్రామానికి మరియు పరిసర గ్రామాలకు ఈ పిహెచ్.సి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు తగిన సిబ్బంది, ఔషధాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డీఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శంకర్, స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతును రాజును చేయాడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం




- కలెక్టర్ తో కలిసి.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనుల పరిశీలన

**ప్రజానావ, కథలాపూర్:** కథలాపూర్ మండలంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నుంచి ఎడమ-కుడి కాలువల పనుల పురోగతి గురించి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్ఇ ఈఈ డీఇ, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు రైతులు సమక్షంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పది రోజులకు ఒకసారి కలికోట సూరమ్మ ప్రాజెక్టు యొక్క జరుగుతున్న పురోగతి పనులకు సంబంధించి ఈ సీజన్ కు అందించవలసిన లక్ష్యంతో పని చేసే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సాగునీటి శాఖ మాత్యులు ఉత్తమ కుమార్ రెడ్డి ప్రాజెక్టు మత్తడి పూర్తయిన సందర్భంగా సందర్శించినప్పుడు ప్రాధాన్యత ప్రాజెక్టుల విభాగంలో సూరమ్మ ప్రాజెక్టును పెట్టడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు వరప్రధాయని కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల ప్రజలకు రైతులకు మారుతుందని అన్నారు.సూరమ్మ చెరువు ప్రాజెక్టు ఎడమ కాలువ సుమారు 14 కిలోమీటర్లు కుడికాలువ 18 నుండి 19 కిలోమీటర్ల వరకు పూర్తి చేయాలని లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటివరకు 45 కోట్ల 50 లక్షల రూపాయలు భూ నిర్వాసితులకు అందించడం జరిగిందని తెలిపారు.సూరమ్మ చెరువు ప్రాజెక్టు ఎడమ కాలువకు సంబంధించి కలికోట నుండి చింతకుంట గ్రామం వరకు ఉన్న అన్ని గ్రామాల దాదాపు 14 కిలోమీటర్ల కాలువకు సంబంధించిన భూ సేకరణ పూర్తయిందని అధికారులు తెలిపారని అన్నారు.అదేవిధంగా కుడికాలువకు 19 కిలోమీటర్ల కు సంబంధించిన భూనిర్వాసితులకు ఇప్పటి వరకు రెండు గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు.శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్టర్ ను సంప్రదించి అధికారులు ఎడమ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని తెలపడం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్ బదులుగా మరో వారం పది రోజులలో ప్రారంభిస్తామని తెలిపారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం తో ఈ ప్రాంత రైతుల ఆకాంక్ష నెరవేరుతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎడమ, కుడి కాలువలు పూర్తయితే భూగర్భ జలాలు పెరిగి త్రాగునీరు అవసరాలు కూడా తీరుతాయని అన్నారు. సూరమ్మ ప్రాజెక్టుకు ముందు సూరమ్మ ప్రాజెక్టు తర్వాత ఈ ప్రాంత రైతుల జీవితాల్లో మార్పు రాబోతుందని అన్నారు.దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మూడు మండలాల రైతుల కల నెరవేరబోతుందని తెలుపుతూ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకువస్తామని తెలిపారు.ప్రాజెక్టు పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా, సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ ముందుకు సాగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### రైతులకు పారదర్శకంగా నష్టపరిహారం

అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు ఎడమ కాలువ భూ నిర్వాసితులకు భారతదేశపు విధంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని అదేవిధంగా కుడి కాలువ నిర్మాణానికి భూమి నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా కలికోట సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సూరమ్మ చెరువు ప్రాజెక్టు కుడి మరియు ఎడమ కాలు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మరియు రైతులకు వ్యవసాయానికి అవసరమైన నీటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శంకర్, కలికోట స్థానిక సర్పంచ్ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పీతిరి కుంట స్థలాన్ని మత్స్యకారులకే కేటాయించాలి



- ఎంఆర్ఓ, ఆర్డీఓ, కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతిపత్రం

**ప్రజానావ, కోరుట్ల:** కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1138లో ఉన్న 26 గుంటల పీతిరి కుంట స్థలాన్ని కోరుట్ల పట్టణ మత్స్య సహకార సంఘానికి కేటాయించాలని మత్స్యకారులు కోరారు. గతంలో ఈ కుంటలో చేపలు పట్టి జీవనోపాధి పొందిన తమకు.. ప్రస్తుతం కుంటలో నీరు లేక ఖాళీగా ఉండటంతో కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఎంఆర్ఓ, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌లకు వినతిపత్రం అందజేశారు. కోరుట్ల పట్టణ బాలాజీ రోడ్డులో గల పీతిరి కుంటలో గతంలో చేపలు పట్టి జీవనం సాగించేవారమని మత్స్యకారులు తెలిపారు. కాలక్రమేణా కుంటలో నీరు లేకపోవడంతో చేపల వేట ఆగిపోయిందని, దీంతో తమ జీవనోపాధి దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈస్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉన్నందున కోరుట్ల నియోజకవర్గ మత్స్య సహకార సంఘ భవన నిర్మాణానికి కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తమకు న్యాయం చేసి స్థలాన్ని సంఘానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు జుంబర్తి రమేష్, పందిరి శ్రీను, రాంగోపాల్, మోహన్, గంగనర్సయ్య, పెద్దబోయిన పాండరి తదితరులు, కోరుట్ల పట్టణంలోని మత్స్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గడిబురుజు స్థలాల్లో వీఎల్టీలు రద్దు చేయాలి




- ఆ స్థలంలో మార్కెట్ యార్డు, పార్కు నిర్మించాలి
- కోరుట్లలో అఖిలపక్ష ప్రజాసంఘాల రాస్తారోకో
- ఐదు రోజుల దీక్షకు తాత్కాలిక విరామం

**ప్రజానావ, కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని గడిబురుజు గ్రామకంఠ భూముల పరిరక్షణ కోసం అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆశాజనకంగా ముగిసింది. ఐదు రోజుల పాటు నిరవధికంగా కొనసాగిన ఈ పోరాటానికి ప్రజల నుంచి విశేష మద్దతు లభించింది. ఐదో రోజు కూరగాయల అమ్మే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనకు బలం చేకూర్చగా.. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. అనంతరం కార్గిల్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించి గడిబురుజు స్థలాల్లో నమోదైన వీఎల్టీలను వెంటనే రద్దు చేయాలని, ఆ స్థలాల్లో మార్కెట్ యార్డు, పార్కు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్గిల్ చౌక్ వద్ద నిర్వహించిన రాస్తారోకోలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనకారులు ఆందోళన చేపట్టారు. గడిబురుజులు స్థలాలు కాపాడాలని, వీఎల్టీలు రద్దు చేయాలని నినదించారు. దీంతో దాదాపు అరగంట పాటు రాకపోకలు స్తంభించాయి. ప్రజలు, వ్యాపారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత గంగాధర్ మాట్లాడుతూ.. గడిబురుజు స్థలాల్లో నమోదైన వీఎల్టీలపై మున్సిపల్ అధికారులతో చర్చించి అన్ని పార్టీల సహకారంతో రద్దు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆ స్థలాలను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావుతో మాట్లాడి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీఎల్టీల రద్దు అంశాన్ని ప్రస్తావించి తీర్మానం చేయిస్తానని, లేదంటే జిల్లా కలెక్టర్‌కు కౌన్సిల్ పక్షాన ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దీంతో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, ఎం.డి. ముజాహిద్, చింత భూమేశ్వర్, ముజుబీర్ రహెమాన్, సుతారి రాములు, షాహేద్ మహ్మద్ షేక్‌లకు కొబ్బరి బొండాలు ఇచ్చి దీక్ష విరమణ చేయించారు. తదుపరి కార్యాచరణగా కౌన్సిలర్ల సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్, బీసీ సంఘాల నేత శికారి గోపి, మహిళా నాయకురాలు హన్మక్కతో పాటు దాదాపు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

# చిగుల్ రాల్ పల్లికి అంబేద్కర్ విగ్రహం అందజేత

- చిగుల్ రాల్ పల్లికి అంబేద్కర్ విగ్రహాని అందించిన పాత్లావత్ ఘట్ట్యానాయక్
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అగ్రవర్ణాల్లో పేదల కోసం పనిచేస్తా
- మహనీయుల ఆశయాల బాటలో నడుస్తా



**ప్రజానావ, పరిగి:** మాతృభూమి సేవా సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న పాత్లావత్ గట్ట్యా నాయక్. చదువు పైన ప్రత్యేక దృష్టి పెట్టి బడుగు బలహీన వర్గాలలో చదువుకు,దూరంగా ఉన్నటువంటి వ్యక్తులను గుర్తించి తమకు తోచిన సహాయం తమ సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పరిగి ప్రాంతంలో మా వంతు సేవలు అందిస్తామని తెలిపారు. ఈరోజు పరిగి మండలం, చిగుల్ రాల్ పల్లికి అంబేద్కర్ విగ్రహాన్ని అందించారు తన సొంత డబ్బులతో. గత 20 రోజుల క్రితం ఆ గ్రామ ప్రజలు తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని కమిటీ ద్వారా నిర్ణయించుకున్నారు. వారు కొందరు వ్యక్తుల ద్వారా సమాచారం తెలుసుకొని పాత్లావత్ గట్ట్యా నాయక్ దగ్గరకు వెళ్లి మా గ్రామానికి మీరు అంబేద్కర్ విగ్రహాన్ని ఇప్పియాలని కోరారు. వెంటనే తను స్పందించి భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని మీ గ్రామానికి ఇప్పియడం నా అదృష్టంగా భావిస్తున్నానని, విగ్రహానికి అయ్యే ఖర్చులు మొత్తం నేనే అందిస్తానని విగ్రహాన్ని వారికి అందించాడు. అంబేద్కర్ విగ్రహాన్ని మీ గ్రామంలో నిలిపిన తర్వాత అంబేద్కర్ ఆశలను కూడా మీరందరూ కొనసాగించాలని, చదువుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని బడుగు బలహీన వర్గాల పేదలందరికీ చదువు వైపు మళ్లించాలని కోరారు. మన జీవితాలు మారాలంటే ఒకే ఒక ఆయుధం చదువు మాత్రమే. కాబట్టి అందరూ చదువుకోవాలి అందరూ ఎదగాలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాత్లావత్ ఘట్టానాయక్ కోరారు. పరిగి ప్రాంత ప్రజలకు నా వంతుగా మాతృభూమి సేవ సంస్థ ద్వారా నాకు తోచిన సహాయం అందిస్తున్నానని తెలిపాడు. గతంలో రెండు సార్లు బీఎంపీ పార్టీ నుండి పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశానంటే అది అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లనే అని గ్రామస్తులతో గుర్తు చేసుకున్నారు. చిగుర్రావుపల్లి గ్రామస్తులందరూ అంబేద్కర్ విగ్రహం ఇప్పించిన పాత్లావత్ గట్ట్యా నాయక్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గట్ట్యా నాయక్ గారిని కూడా పిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ నాయకులు హరి నాయక్,,శ్రీను నాయక్,మరియు చిగుల్ రాల్ పల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ సభకు గజ్వేల్ నుంచి భారీ తరలింపు

- వందకు పైగా వాహనాల్లో హైదరాబాద్‌కు తరలిన జనం
- జన సమీకరణలో కొట్టాల యాదగిరి ప్రత్యేక చొరవ



**ప్రజానావ, గజ్వేల్ :** జాగృతి వ్యవస్థాపక చైర్మన్ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సేన సభకు గజ్వేల్ నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. గజ్వేల్ మున్సిపల్ పరిధితో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి వందకు పైగా వాహనాల్లో ప్రజలు సభకు చేరుకున్నారు. ఈ సభకు సంబంధించిన జన సమీకరణపై హైకోర్టు న్యాయవాది, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి గత వారం రోజులుగా ప్రత్యేకంగా దృష్టి సారించి, మండలాల వారీగా బాధ్యతలను నాయకులకు అప్పగించారు. ఆయన సమన్వయంతో గజ్వేల్ నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సభకు తరలివెళ్లడం గమనార్హం. గత పదేళ్ల కేసీఆర్ పాలనపై ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు అసంతృప్తిగా ఉండటం, పలువురు నాయకులను పార్టీ నిర్లక్ష్యం చేయడంతో వారు ఈ సభకు సంపూర్ణ సహకారం అందించినట్లు తెలుస్తోంది. అలాగే అధికార, ప్రతిపక్ష పార్టీలపై విసుగు చెందిన నాయకులు, రైతులు, యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కవిత ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ప్రకటన ప్రజల్లో ఆసక్తిని కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సభకు గజ్వేల్ మున్సిపల్‌తో పాటు గజ్వేల్ రూరల్, కొండపాక, జగదేవ్‌పూర్, మర్కుక్, వర్గల్, ములుగు, మనోహరాబాద్, తూప్రాన్, రాయపోల్ మండలాల నుంచి వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చారు. సభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కుటుంబ అంతర్గత విభేదాల నుంచే కవిత పార్టీ ఉద్భవించింది

## బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేసిన పార్టీగానే చూడాలి : ఆది



**ప్రజానావ, కథలాపూర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రారంభించిన కొత్త పార్టీపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుటుంబ అంతర్గత విభేదాల నుంచే ఈ కొత్త పార్టీ ఉద్భవించిందని, బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేసిన పార్టీగానే ప్రజలు చూడాలని అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడుతున్న పార్టీలు ఎక్కువ కాలం మనుగడ సాధించడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. కవిత ఏర్పాటు చేసిన పార్టీ కూడా కుటుంబ అంతర్గత విభేదాల ఫలితమేనని విమర్శించారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, రాజకీయాల్లో స్థిరత్వం ప్రజా మద్దతుతోనే వస్తుందని అన్నారు. కేసీఆర్‌పై కవిత చేసిన విమర్శల గురించి స్పందిస్తూ.. ఆ విషయాలను తాము గతంలోనే పలుమార్లు ప్రస్తావించామని పేర్కొన్నారు. ఇప్పుడు కవిత కూడా అదే విషయాలను చెబుతుండటం రాజకీయ పరిణామాల్లో భాగమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి 'ప్రజావాణి' రద్దు



**ప్రజానావ, మంచిర్యాల:** మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 27వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై అదే రోజున హైదరాబాద్‌లో ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు. తిరిగి మే 4వ తేదీ సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.


# ఆయుర్వేద వైద్యశాలను పునరుద్ధరించాలి



**ప్రజానావ, మోత్కూర్:** మోత్కూరు గ్రామంలో ఎలాంటి సమస్య ఉండకూడదని నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నాడు మోత్కూరు గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్. మోత్కూరు గ్రామంలో విద్యా,వైద్యం, రవాణా, మూడు బాగుండాలని ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసుకుంటున్నాడు. ఇందులో భాగంగా మోత్కూరు గ్రామంలో గతంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల ఉండేది. దీనికి ఒక డాక్టర్ కూడా నియమించబడ్డాడు. కొన్ని రోజులు సాఫీగా సాగింది వైద్యశాల. ప్రస్తుతం అది ఎందుకు లేదు అనే వివరాలు సేకరించాడు గ్రామ సర్పంచ్. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలను మళ్లీ పునర్ నిర్వహించాలంటూ జిల్లావైద్యాధికారిని శ్రీమతి స్వర్ణకుమారిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్, సంపెల్లి చిన్నయ్య పాల్గొనడం జరిగింది.

# పోయిన సొత్తు లభ్యం

## రాజనాలబండ స్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజానావ, చౌడేపల్లి :** దొంగలించబడ్డ సుత్తు స్వాధీనం కావడంతో స్వామివారి మహిమగా భావించిన భక్తులు విశేష పూజలు నిర్వహించారు. టిటిడి అధికారుల కథనం మేరకు... చౌడేపల్లి మండలం కాకి పేరి పంచాయతీ పెద్దగుర్నిగుంటకు చెందిన రామయ్య యొక్క దాదాపు 25 గ్రాముల బంగారం ఇంట్లో ఉంచి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు. దీంతో అనుమానితులను రాజనాలబండకు వారు పిలిచారు తొలుత స్వామి వారి ఆలయానికి వచ్చి మహిమలు తెలుసుకొని అందరూ వెళ్లారు. వాయిదా పడ్డ తర్వాత ఈ శనివారం రావాలని అనుమానితులను కోరారు అయితే ఉదయం తెల్లవారుజామునే తమ ఇంటి ముందు సొత్తును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారని దీంతో స్వామివారి మహిమగా రామయ్య కుటుంబ సభ్యులతో వచ్చి సొత్తును అక్కడ ఉంచి పూజ చేసి అనంతరం టిటిడి అధికారులు ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి వారికి సొత్తును అందించారు. అనంతరం ప్రసన్న ఆంజనేయస్వామి లక్ష్మీనరసింహస్వామి లను పూజించారు

# వేసవి వేడిలో ప్రజలకు చల్లని నీరు

## రామసహాయం నరేష్ రెడ్డి చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభం



**ప్రజానావ, తిరుమలాయపాలెం:** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా పడమటి తండా లో పడమటి తండా గ్రామపంచాయతీ పాలకమండలి సర్పంచ్ గుగులోత్ కమల రూప్ సింగ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎండాకాలంలో ప్రయాణికులు, కూలీలు, వృద్ధులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ గ్రామ ప్రజలకు, వెళ్లే రాకపోకల వారికి చల్లని తాగునీరు అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామం లో సామాజిక సేవకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రమైన నీరు అందించడం ముఖ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పడమటి తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ కమల రూప్ సింగ్, దమ్మాయిగూడెం సరస్వతి విద్యాలయం అధినేత చైర్మన్ బానోత్ శ్రీనివాస్, గుగులోత్ రమేష్, భూక్య కోటి, భూక్య పతాన్, భూక్య పండు, గుగులోత్ బాలు అజ్మీర సురేష్ గుగులోత్ లాలు, వెంకన్న, ఇస్లావత్ మంగు, ఇస్లావత్ లింగా, ఇస్లావత్ బాలు, మూడు ముని కుమార్, భూక్య అశోక్, బానోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

## వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి



**ప్రజానావ, వికారాబాద్:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి గారి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా నివారణ, దోమల నియంత్రణ గురించి అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ మున్సిపాలిటీలో కూడా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి ప్రతి ఒక్కరూ కూడా దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలని, దోమ కాటుకు గురి కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా ఇంటి పరిసరాలలో నీటి నిలువ ప్రాంతాలు లేకుండా చూసుకోవాలని, రాత్రిపూట పడుకున్నప్పుడు దోమల నుండి రక్షణ కోసం దోమతెరలను వాడటం ద్వారా గాని, మస్కిటో కాయిల్స్ లేదా రిపాలెంట్స్ వాడటం వల్ల గాని ధూమకాటుకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా దోమల నియంత్రణ పరిసరాల పరిశుభ్రత పట్ల వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బంది గ్రామపంచాయతీలు సమన్వయంతో పనిచేయడం వల్ల మలేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుడు వెంకటేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజానావ, నారాయణపేట:** నారాయణపేట ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా విధులు నిర్వహిస్తున్న కార్మికుడు కే. వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. సమ్మెలో పాల్గొన్న ఆయన, గత మూడు రోజులుగా తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మెదడులో రక్తం గడ్డకట్టడంతో (బ్రెయిన్ స్ట్రోక్) ఆయనకు ఒక చేయి, ఒక కాలు పక్షవాతానికి గురై పడిపోయాయి. కుటుంబ సభ్యులు తొలుత మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, అక్కడి నుండి వారిని నిమ్స్ ఆసుపత్రికి పంపగా, అక్కడ కూడా సరైన చికిత్స అందడం లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వారు భావిస్తున్నారు. తన భర్త పరిస్థితికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, మెరుగైన వైద్యం అందించి తన భర్త ప్రాణాలను కాపాడాలని వెంకటేష్ భార్య స్వప్న కన్నీరుమున్నీరుగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# చలివేంద్రం ప్రారంభం




**ప్రజానావ, తిమ్మాపూర్:** ప్రముఖ సీనియర్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ భాగ్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సివిల్ హాస్పిటల్ రోడ్ లో ఉన్న సహారా హాస్పిటల్ వద్ద శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలకు చల్లటి నీటిని అందజేయాలనే ఉద్దేశ్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ప్రతినిధులు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రతి తండా గ్రామానికి బీటీ రోడ్డు

- పరిగి నుండి షాద్నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి

**ప్రజానావ, పరిగి:** పరిగి నుండి షాద్నగర్ వరకు జరుగుతున్న నాలుగు లైన్ల రహదారి పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, వేగంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. పరిగి నుండి షాద్నగర్ వరకు గతంలో సింగిల్ రోడ్డు ఉండగా,దానిని డబుల్ రోడ్డు చేసి,ప్రస్తుతం నాలుగు లైన్లుగా విస్తరించే పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పరిగి - వికారాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు కొనసాగుతున్నాయని,లాల్ పహాడ్ నుండి చిట్టెంపల్లి వరకు డబుల్ రోడ్డు, గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని వివరించారు. నంచర్ల నుండి రాఘవపూర్ వరకు కూడా డబుల్ రోడ్డు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేయించడం జరిగిందని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ , రేడియల్ రోడ్లు పరిగి మీదుగా రానున్నాయని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి షాబాద్, సయ్యద్పల్లి, మైలారం, బొంరాస్ పేట్ మీదుగా కోస్గి వరకు కొత్త రహదారి ఏర్పడనున్నదని తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాలు పెరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎక్కువయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీ, సచివాలయంలో మంత్రులు, ముఖ్యమంత్రిని తరచూ కలుస్తూ పరిగి నియోజకవర్గానికి నాలుగు వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండాకు బీటీ రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచినట్లు తెలిపారు. వచ్చే రెండు సంవత్సరాల్లో అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# గజ్వేల్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీపై నిర్లక్ష్యం




## ఏడాదైనా అందని ఫలితం

**ప్రజానావ, గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి పథకం అమలు గందరగోళంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించాల్సిన కల్యాణ లక్ష్మి పథకం గజ్వేల్ ప్రజలకు అందని ద్రాక్షలా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పథకం కింద మంజూరైన చెక్కులు సమయానికి పంపిణీ కాకపోవడంతో ప్రభుత్వ పనితీరుపై లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల క్రితమే సుమారు 1300 కళ్యాణ లక్ష్మి చెక్కులు సిద్ధం అయినప్పటికీ ఇప్పటివరకు వాటిని పంపిణీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు లబ్ధిదారులు ఏడాది దాటినా చెక్కులు అందలేదని వాపోతున్నారు. చెక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ "ఈరోజు రండి.. రేపు రండి" అంటూ అధికారులు సమాధానాలు ఇస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి ఖర్చులకు ఈ సాయం ఎంతో అవసరమని, చెక్కులు ఆలస్యమవడంతో అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలిపారు. ఇదే సమయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి స్పందన లేకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతోంది. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. గతంలో పథకం అమలుపై గొప్పలు చెప్పినవారు ప్రస్తుతం ప్రజలను తిప్పలు పెడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆలస్యం లేకుండా చెక్కులు అందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ లక్ష్యం పూర్తి చేయాలి



- టీబీ, ఎన్ సీ డీ పరీక్షలు ప్రణాళిక ప్రకారం చేయాలి
- పీ హెచ్ సీ, అంగన్వాడీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- చైల్డ్ సేఫ్టీ వీక్‌ను పకడ్బందీగా నిర్వహించాలి
- వైద్యఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఐడీఓసీ జిల్లా కలెక్టర్ సమీక్ష

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, టీబీ నిర్ధారణ, ఎన్‌సీడీ పరీక్షలు, అంగన్వాడి, పీహెచ్‌సీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాలు చైల్డ్ సేఫ్టీ వీక్, ఎంటీపీ ఆక్ట్ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్ల, ఏరియా ఆసుపత్రి వేములవాడ, ఇతర అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తి చేయాలని, అంగన్వాడీల సహాయంతో బాలికలకు వ్యాక్సిన్ వేయాలని ఆదేశించారు.


టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా 100 రోజుల కార్యాచరణ కింద జిల్లాలోని 42 గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఇప్పటి వరకు 24 గ్రామాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశారని, మిగతా గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. టీబీ కేసులు నమోదయ్యే గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రత్యేకంగా చేయించాలని, టీబీ బాధితులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మందులు ఇవ్వాలని పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ భవనాలు అంగన్వాడీల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనుల్లో వేగం పెంచి జూన్ లోగా పూర్తి చేయాలని సూచించారు. డీసీ హెచ్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీ హెచ్ సీ లో ఓపీ నమోదు, ఇన్ పేషెంట్ ఇతర అంశాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఎంటీపీ యాక్ట్ పై వైద్యులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చైల్డ్ సేఫ్టీ వీక్ ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించాలని, షెడ్యూల్ కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ, సంక్షేమ శాఖ పథకాలు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. లిమిషన్ వాత్సల్యలి పై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అవగాహన కల్పించి అర్హులైన వారి వివరాలు సేకరించి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిన ఆర్ఓ ప్లాంట్లు బిగించి వినియోగంలోకి తీసుకురావాలని, ప్లేయింగ్ మెటీరియల్ పిల్లలు ఆడుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, డీసీ హెచ్ ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ నూతన ఆలయ ప్రతిష్ట

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఆహ్వానం

**ప్రజానావ, పెద్దకడబూరు:** మండల కేంద్రంలో మే నెల 4, 5, 6 తేదీలలో నిర్వహించనున్న సీఎస్ఐ నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిని స్థానిక సంఘ కాపరి ముత్తు మనోహర్ బాబు, సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యేకు వివరించి, మూడు రోజుల పాటు జరిగే ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఈ ప్రతిష్ట మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించడమే కాకుండా ప్రాంతీయ ఐక్యతను కూడా బలోపేతం చేస్తుందని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కార్యక్రమానికి హాజరై ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.







# సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ


## రాజస్థాన్ బొక్కబోర్లా!

### 229 పరుగుల భారీ లక్ష్యాన్ని కరిగించిన వైనం



- వృథా అయిన వైభవ్ సూర్యవంశీ మెరుపు సెంచరీ
- ఆకాశమే హద్దుగా చెలరేగిన ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ
- తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో గెలుపు

సన్‌రైజర్స్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (74)





**జైపూర్:** జైపూర్ లోని సవాయి మాన్‌సింగ్ స్టేడియంలో పరుగుల వరద పారింది. శనివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ విధించిన భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) అలవోకగా ఛేదించి సంచలన విజయం సాధించింది. టాస్ గెలిచిన హైదరాబాద్ కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 37 బంతుల్లోనే 103 పరుగులతో ఆకాశమే హద్దుగా విధ్వంసం సృష్టించాడు. అతనికి తోడుగా ధ్రువ్ జురెల్ 35 బంతుల్లో 51, డోనోవన్ ఫెరీరా 16 బంతుల్లో 33 పరుగులతో రాణించారు. సన్‌రైజర్స్ బౌలర్లలో ఇషాన్ మలింగ రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు.

### లక్ష్యాన్ని ఊదిపారేసిన ఎస్ఆర్‌హెచ్

229 పరుగుల కష్టసాధ్యమైన లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు ఏమాత్రం తడబడలేదు. ఓపెనర్లు ఇషాన్ కిషన్ (31 బంతుల్లో 74), అభిషేక్ శర్మ (29 బంతుల్లో 57) రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ అద్భుతమైన ఆరంభాన్ని ఇవ్వడంతో లక్ష్య ఛేదన సులువైంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి కేవలం 18 బంతుల్లో 36 పరుగులు చేసి బ్యాట్ ఝుళిపించాడు. సన్‌రైజర్స్ బ్యాటర్లంతా సమష్టిగా రాణించడంతో 18.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 229 పరుగులు చేసి లక్ష్యాన్ని చేరుకుంది. ఇంకా తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించి సత్తా చాటింది.

### బౌలర్లకు చుక్కలు

ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బౌలర్లకు బ్యాటర్లు చుక్కలు చూపించారు. భారీ స్కోరు చేసినా రాజస్థాన్ బౌలర్లు దానిని కాపాడుకోవడంలో దారుణంగా విఫలమయ్యారు. జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ చెరో రెండు వికెట్లు తీసినా పరుగులను మాత్రం కట్టడి చేయలేకపోయారు. డోనోవన్ ఫెరీరా ఒక వికెట్ తీశాడు. అద్భుతమైన సెంచరీ సాధించినప్పటికీ బౌలర్ల వైఫల్యంతో వైభవ్ సూర్యవంశీ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కలేదు.



# రికార్డు ఛేజింగ్.. పంజాబ్ విన్నింగ్!

- ఢిల్లీ భారీ స్కోరు 264/2
- దీటుగా బదులిచ్చిన పంజాబ్ కింగ్స్
- లక్ష్యాన్ని ఊదిపారేసిన బ్యాటర్లు
- రాహుల్ కష్టానికి దక్కని ఫలితం
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కేఎల్ రాహుల్





**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో పరుగుల సునామీ సృష్టించిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) సంచలన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి ఏకంగా 264 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 67 బంతుల్లోనే అజేయంగా 152 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి తోడుగా నితీష్ రానా 44 బంతుల్లో 91 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, బార్ట్‌లెట్ చెరో వికెట్ తీశారు.

### లక్ష్యాన్ని ఊదిపారేసిన పంజాబ్

265 పరుగుల కష్టసాధ్యమైన లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఏమాత్రం బెదరలేదు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ కేవలం 26 బంతుల్లో 76 పరుగులు చేసి పంజాబ్‌కు అదిరిపోయే ఆరంభాన్ని చ్చాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో 71 నాటౌట్), ప్రియాంశ్ ఆర్య (17 బంతుల్లో 43) ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. బ్యాటర్లంతా సమష్టిగా చెలరేగడంతో పంజాబ్ జట్టు 18.5 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఊదిపారేసింది. ఇంకా 7 బంతులు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు.


### రాహుల్ కష్టానికి దక్కని ఫలితం

ఈ మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యుత్తమ ఛేజింగ్‌లలో ఒకటిగా నిలిచిపోయింది. బ్యాటర్ల ఆధిపత్యం నడిచిన ఈ పోరులో బౌలర్లకు ఏమాత్రం అవకాశం లేకుండా పోయింది. భారీ టార్గెట్ సెట్ చేసినా ఢిల్లీ బౌలర్లు దానిని కాపాడుకోలేకపోయారు. మ్యాచ్ ఓడిపోయినప్పటికీ ఒంటిచేత్తో ఢిల్లీకి భారీ స్కోరు అందించిన కేఎల్ రాహుల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.




## ఎద అందాలతో గత్తరలేపుతున్న కాశ్మీరా పర్దేశి

అందం, గ్లామర్ కలగలిపిన ఆకర్షణతో కాశ్మీరా పర్దేశి మ–రోసారి సోషల్ మీడియాలో హల్‌చల్ సృష్టిస్తోంది. పలు చిత్రాల ద్వారా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఈ నటి, తాజా ఫోటోషూట్‌తో అభిమానుల దృష్టిని పూర్తిగా తనవైపు తిప్పుకుంది. ఎప్పుడూ స్టైలిష్ ఫోటోషూట్స్‌తో ట్రెండ్‌లో ఉండే కాశ్మీరా, ఈసారి బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో మెరిసింది. అద్దం ముందు ఇచ్చిన పోజులు ఆమె గ్లామర్‌ను మరింత హైలైట్ చేశాయి. సింపుల్ స్టైలింగ్ అయినప్పటికీ, ఆమె ప్రెజెన్స్ మాత్రం ఎంతో ఆకట్టుకునేలా ఉంది. ఈ లుక్‌లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్, కాన్ఫిడెన్స్ ప్రత్యేకంగా నిలిచాయి. ఒక్కో ఫ్రేమ్‌లోనూ ఆమె స్టైల్ స్పష్టంగా కనిపించడంతో నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అందం, అట్రాక్టివ్ లుక్ కలగలిపిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మొత్తానికి, కాశ్మీరా పర్దేశి మరోసారి తన గ్లామర్‌తో ట్రెండ్ సెట్ చేస్తూ అభిమానులను అలరిస్తోంది.



## స్వర్ణ కాంతిలో మెరిసిన నేహా శెట్టి

నటి నేహా శెట్టి మరోసారి తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఆమె ధరించిన బంగారు పసుపు రంగు లెహంగా లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సున్నితమైన గోల్డ్ థ్రెడ్ వర్క్, మెరిసే సీక్విన్ డిజైన్‌లతో అలంకరించిన లెహంగా ఆమెకు అద్భుతమైన లుక్‌ను తీసుకొచ్చింది. ఫ్లోరల్ బోర్డర్ డిజైన్ ఆ డ్రెస్‌కు ప్రత్యేక శోభను జోడించగా, ఫ్రింజ్ టాసెల్స్‌తో ఉన్న క్రాప్ బ్లౌజ్ లుక్‌కు ట్రెండీ టచ్ ఇచ్చింది. ఈ అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా పోల్కీ, ఎమరాల్డ్ చోకర్ నెక్లెస్‌ను జత చేసుకోవడంతో ఆమె లుక్ మరింత రాయల్‌గా మారింది. ఆభరణాలు, దుస్తులు రెండూ కలిసిపోయి ఓ అద్భుతమైన కాంబినేషన్‌గా కనిపించాయి. వేవీ హెయిర్ స్టైల్‌ను లూజ్‌గా వదిలి, సాఫ్ట్ గ్లామ్ మేకప్‌తో కళ్లను హైలైట్ చేస్తూ, న్యూడ్ లిప్ కలర్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా ఆమెకు ఓ డ్రీమీ లుక్ వచ్చింది. గాఢ ఎరుపు బ్యాక్‌డ్రాప్ మధ్య ఆమె నిజంగా స్వర్ణ కాంతిలో మెరిసిన అందాల రాశిలా కనిపించింది.




## నితిన్ సరసన రితికా నాయక్..

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ తన కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో జతకట్టాడు. కంటెంట్‌కు ప్రాధాన్యతనిస్తూ మంచి సినిమాలను అందించే ఈ బ్యానర్‌లో రూపొందనున్న ఈ చిత్రం పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో కథానాయికగా 'మిరాయ్' ద్వారా గుర్తింపు తెచ్చుకున్న రితికా నాయక్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌తో ఇద్దరు కొత్త దర్శకులు పరిశ్రమకు పరిచయం కానున్నారు. 'మిరాయ్' విజయంతో రితికా మంచి గుర్తింపు పొందింది. ఆ సినిమాలో ఆమె నటనతో పాటు గ్లామర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం వరుణ్ తేజ్‌తో 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్న ఆమె, ఇప్పుడు నితిన్ సరసన అవకాశం దక్కించుకోవడం ఆమె కెరీర్‌కు మరో ప్లస్‌గా మారింది. నితిన్–రితికా జంట వెండితెరపై కొత్తగా కనిపిస్తుందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. సూర్యదేవర నాగవంశీ నిర్మాణంలో ఈ సినిమా రూపొందనుండగా, రెగ్యులర్ షూటింగ్ మే మొదటి వారంలో ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్, ఇతర నటీనటుల వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

## 'దూదియా బదన్' వ్యాఖ్యపై దుమారం.. అన్ను కపూర్ వివరణ

నటి తమన్నాపై సీనియర్ నటుడు అన్ను కపూర్ చేసిన "దూదియా బదన్" వ్యాఖ్యలు ఒక దశలో తీవ్ర వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఆ పదం వినగానే సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. 'స్త్రీ–2' చిత్రంలో తమన్నా చేసిన ఐటెం సాంగ్‌పై మాట్లాడిన సమయంలో, ఆమె అందాన్ని వర్ణించేందుకు అన్ను కపూర్ ఈ వ్యాఖ్య చేశారు. అయితే ఈ మాటలను చాలామంది అసభ్యంగా భావిస్తూ విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తనకంటే చిన్న వయసున్న నటి గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. "దూదియా బదన్" అనే పదమే కోపానికి కారణమైందని, ఒక మహిళను ఇలా వర్ణించడం సముచితం కాదని చాలా మంది వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్లాట్‌ఫామ్‌లలో మాట్లాడేటప్పుడు భాష, భావ వ్యక్తీకరణలో మరింత జాగ్రత్త అవసరమని సూచించారు. ఈ వివాదంపై తరువాత స్పందించిన అన్ను కపూర్, తన ఉద్దేశం కేవలం ప్రశంస మాత్రమేనని స్పష్టం చేశారు. అదే భావాన్ని ఇంగ్లీషులో "మిల్కీ బాడీ" అని చెప్పి ఉంటే ఇంత అభ్యంతరం వచ్చేది కాదేమోనని ఆయన అభిప్రాయపడ్డారు. భాష మారినంత మాత్రాన భావం మారదని, తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు. అయినా ఈ వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలు కొంతకాలం పాటు కొనసాగడం గమనార్హం.





## మతిపోగొడుతున్న మన్నారా చోప్రా

నటి మన్నారా చోప్రా తన తాజా ఫోటోషూట్‌తో మరోసారి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పసుపు రంగు ప్లీటెడ్ లెహంగాలో ఆమె కనిపించిన తీరు నిజంగా చూపరులను కట్టిపడేస్తోంది. సూక్ష్మమైన గోల్డ్ ఎంబ్రాయిడరీతో అలంకరించిన ఈ లెహంగా ఆమె అందాన్ని మరింత మెరిపించింది. ఎమరాల్డ్ ఆభరణాలు జత కావడంతో మొత్తం లుక్‌కు ఒక రాయల్ టచ్ వచ్చింది. సింపుల్ స్టైలింగ్ అయినప్పటికీ, మన్నారా తన ప్రత్యేక ఆకర్షణతో క్లాస్‌గా మెరిసింది. ఆమె నిగ్రహమైన ఎక్స్‌ప్రెషన్స్, సొగసైన పోజులు ఈ ఫోటోషూట్‌ను మరింత హైలైట్ చేశాయి. ఒక్క చూపుతోనే మతిపోగొట్టే అందంతో మన్నారా మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె తమిళంలో 'హైలైట్స్' అనే ఫాంటసీ థ్రిల్లర్, పంజాబీ చిత్రం 'ఓహీ చన్న ఓహీ రాతన్'లో నటిస్తూ బిజీగా ఉంది. అలాగే 'ఏక్ ఫర్జీ లవ్ స్టోరీ' సిరీస్‌లో ప్రత్యేక పాత్రతో ప్రేక్షకులను అలరించనుంది. విభిన్న భాషల్లో తన ప్రతిభను చాటుకుంటూ మన్నారా చోప్రా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంటోంది.

Published and Editor Owned by **Adula Thirupathi,** and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277**